క్లుప్తంగా

అన్నదానం



జనగామ: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో ఇమ్మడి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేశారు. మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షులు తుంగ కౌశిక్, ఇమ్మడి యువసేన జిల్లా అధ్యక్షుడు సల్ల మహేష్, జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, అజయ్, అబ్బాస్, కార్తీక్, ఝాన్సీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ



జనగామ రూరల్: పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలోని నివాసముంటున్న దేవసాని సుదర్శనం (73) గుండె పోటుతో మృతి చెందాడు. కాగా, కుమారులు రామకృష్ణ, వేణుగోపాల్, నరేందర్ అనుమతితో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. అనంతరం వాటిని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి తరలించారు.

సర్టిఫికెట్ల జాప్యంపై రాస్తారోకో

రఘునాథపల్లి: బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం పథకానికి అవసరమగు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నిరసిస్తూ మండలంలోని బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో చేశారు. దరఖాస్తు చేసి పది రోజులు గడిచినా సర్టిఫికెట్లు రాక పోవడంతో పలు గ్రామాలకు చెందిన ధరఖాస్తు దారులు మండల కేంద్రంలో రోడ్డెక్కి కొద్దిసేపు రాస్తారోకో చేశారు. ఈ సంధర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పొదల నాగరాజు మాట్లాడుతూ రూ.లక్ష పథకానికి ధరఖాస్తుగడువు ఈ నెల 20 నుంచి జూలై 20 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వందలాది మంది మీ సేవాలో దరఖాస్తు చేసి ధ్రువపత్రాల కోసం నిత్యం తహసీల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ధ్రువపత్రాలు అందేలా చర్యలు తీసుకోవలని కోరారు. సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, శంకర్, భాస్కర్, రాజవ్వ, జ్యోతి, శిరీశ, రాజు, రమేష్, శంకరయ్య, రాంశంకర్ పాల్గొన్నారు.

'దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు'

పాలకుర్తి: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన గౌడ సంఘం ఎన్నిక సరైంది కాదని మూల వెంకటేశ్వర్లు చేస్తున్న దుష్ప్రచారంలో అర్థం లేదని సంఘం అధ్యక్షుడు కారుపోతుల వేణు గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం చెన్నూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో దుష్ప్రచారంపై విన్నవించడం జరిగిందన్నారు. సంఘం సభ్యులంతా తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని అన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు మాదాసు హరిష్‌గౌడ్, డైరక్టర్లు కారుపోతుల వెంకటయ్య, మంజల, గణేష్, రాములు, యాకయ్య, మూల మహేష్ పాల్గొన్నారు.

వార్డు సభ్యుడు వీరస్వామి మృతి



వీరస్వామి (ఫైల్)

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు స్థానిక ఐదో వార్డు సభ్యుడు పాడిశెట్టి వీరస్వామి శనివారం మృతి చెందాడు. గతవారం రోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురి కాగా కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అందరితో కలుపుగోలుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం చురుకుగా పనిచేశారు. గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పరిపతిస్తూ 2001 నుంచి వరుసగా మూడు పర్యాయాలు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా పనిచేస్తున్న వీరస్వామి ఆకస్మిక మృతితో మండలకేంద్రంతో విషాదం అలుముకొంది. వీరస్వామి మృతి పట్ల స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ పేరం లక్ష్మీశ్యాం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, రవీందర్ విచారాన్ని వ్యక్తం చేశారు.

రైలునుంచి పడి వ్యక్తి ..

జనగామ రూరల్: రైలునుంచి ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన జనగామ–రఘునాథపల్లి సమీపంలోని యశ్వంతాపూర్‌లో శనివారం జరిగింది. కాజీపేట రైల్వే జీఆర్పీ ఎస్సై పరశురాములు తెలిపిన వివరాలు.. ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా వినపట్టుకు చెందిన పీర్ల కృష్ణంరాజు గుర్తు తెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఘనంగా గిరిజన దినోత్సవం

తరిగొప్పుల: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బొజ్జతండా, వెంకట్‌తండాలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య తిరుపతి, బానోత్ రవి, ప్రభుదాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు భూక్య లాల్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ హరిప్రసాద్, కిష్టయ్య, జార్జ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, పోషయ్య, రాజారాం, సుధీర్, ఎంపీడీఓ జయరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాన్‌సింగ్ తండాలో..

జనగామ: మండలంలోని మాన్‌సింగ్ తండాలో జరిగిన వేడుకల్లో జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు దామోదర్‌రావు, మేఘావతి, రోజారాణి, వినోద్‌కుమార్, సంధ్యారాణి, జయంతి, శ్రీనివాస్ తదితరులు గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో వేడుకల్లో పాల్గొన్నారు.

పెద్దతండా(వై)లో..

జనగామ రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్ద తండా (వై)లో ఘనంగా గిరిజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జెడ్పీ సీఈఓ వసంత పాల్గొని గిరిజనుల ఆరాధ్యదైవమైన సేలాలాల్, ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ తండాల్లో అన్ని రకాల వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం తండాలోని పెద్దలను నాయకులను ఘనంగా సన్మానించారు. మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీఓ సంపత్‌కుమార్, ప్రత్యేక అధికారి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగమ్మ స్వామినాయక్, ఎంపీటీసీ స్వరూప, కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.



తరిగొప్పుల: గిరిజన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



జనగామ రూరల్: ఉత్సవాల్లో జెడ్పీ సీఈఓ

శంకర్‌తండాలో..

జఫర్‌గఢ్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని శంకర్‌తండాతో పాటు ఆయా తండాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ తులసి.. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి రాజు, జీపీ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ రజిని, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆయా తండాల్లో కూడా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

చిల్పూరు మండలంలో..

చిల్పూరు: శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనోత్సవాన్ని మండలంలోని తీగలతండా, ఫత్తేపూర్, గార్లగడ్డతండా, దేశాయితండా గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సర్పంచ్ మాలోతు లక్ష్మితాకూర్, పంచాయతీ కార్యదర్శి విమల, ఏఈఓ వినయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సాంబరాజు, నష్కల్ సర్పంచ్ కర్ణకంటి స్వప్న వెంకటేష్, రూప్లానాయక్, కార్యదర్శులు రంగారెడ్డి, రాజు, నాయకులు ఉన్నారు.

కేసీఆర్‌కు గిరిజనులు రుణపడి ఉండాలి

కొడకండ్ల: గిరిజనుల అభ్యున్నతి కోసం తండాల అభివృద్ధికి ఏనలేని చేయూతనిచ్చి గ్రామ పంచాయతీలుగా మార్చిన సీఎం కేసీఆర్‌కు గిరిజనులు జీవితాంతం రుణపడి ఉండాలని ఎంపీపీ జ్యోతి కోరారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిర్నితండాలో ర్యాలీ నిర్వహించి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి గిరిజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీఓ సురేందర్‌నాయక్, సర్పంచ్ రాజ్‌కుమార్, అభిమన్ గాంధీనాయక్ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: శంకర్‌తండాలో..



చిల్పూరు: తీగలతండాలో పాల్గొన్న సర్పంచ్

కేసీఆర్ హయాంలోనే గిరిజనులకు స్వరాజ్యం

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు స్వరాజ్యం వచ్చిందని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, బీఆర్ఎస్ మండల నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి అన్నారు. గిరిజన దినోత్సవాన్ని బంజర, లాకావత్‌తండా(ఎం), ధర్మగడ్డ, నల్లకుంట తదితర గిరిజన తండాల్లో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వైస్‌ఎంపీపీ విజయ్, సర్పంచ్‌లు కవిత మధుసూదన్, గుగులోత్ సునీత, రాజన్న, మాజీ ఎంపీటీసీ రామ్‌సింగ్, యూత్ విభాగం నియోజకవర్గ, మండల అధ్యక్షులు రాజు, నవీన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్ పాల్గొన్నారు.



జనగామ: గిరిజన సంప్రదాయ దుస్తుల్లో జిల్లా ఉన్నతాధికారులు



దేవరుప్పుల: సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులు



జనగామ రూరల్: తండా వాసులను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు



కొడకండ్ల: ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతి

కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు గుర్తింపు



నర్మెట: వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ రూరల్/నర్మెట: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు సరైన గుర్తింపు లభించిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మండలం పెద్దతండా (ఎం), నర్మెట మండల పరిధి మాన్‌సింగ్‌తండా, డీసీతండా, సూర్యబండతండా, లోక్యతండా, ఇసుకబాయితండా జీపీల భవన నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. సీఎం ముందుచూపుతో తండాలను పంచాయతీలుగా ప్రకటించడంతో స్వపరిపాలన–సుపరిపాలన సాధ్యపడిందన్నారు. పదిశాతం రిజర్వేషన్లతో 400 మంది విద్యార్థులకు వైద్యవిద్యలో చోటుదక్కిందని, 131 వైన్స్ షాపులు పొందిన గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఇళ్లులేని గిరిజనులకు ప్రభుత్వం రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని చెప్పారు. తెలంగాణ సర్కారు.. కోము రంభీం, సేలాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అనంతరం డీసీతండాలో సేవాలాల్ మహరాజ్‌కు పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా గిరిజనులతో కలసి అధికారులు బతుకమ్మ ఆడి పాడారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి డీఏఓ వి.వినోద్‌కుమార్, డీఎం(సీఎస్) సంధ్యారాణి, డీఎస్ఓ రోజా, ఉద్యానవన అధికారి లత, స్థానిక సర్పంచ్‌లు పావని జయరాం, భూక్య శ్రీను, రామిని శివరాజ్ గుప్తా, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, ఎంపీపీలు మేకల కళింగరాజు, తేజావత్‌గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.గౌస్, ఎంపీటీసీ చైతన్యా హెప్బేజర్, ఎంపీడీఓ ఖాజామొయిఉద్దీన్, తహసీల్దార్ పొరునంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- అడిషనల్ డీఆర్డీఓ నూరొద్దీన్

రఘునాథపల్లి: సమజంలో సగభాగమైన మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని అడిషనల్ డీఆర్డీఓ నూరొద్దీన్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టనున్న మహిళా సంఘాల భవన నిర్మాణానికి శనివారం సర్పంచ్ శివకుమార్, గ్రామైఖ్య సంఘాలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాలు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణాలు పొందుతున్నాయని, ఒక్కో సభ్యురాలు రూ.5 లక్షల వరకు రుణం పొంది వ్యాపారరంగంలో రాణిస్తూ పేదరికం నుంచి బయటపడుతున్నారని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న నూరొద్దీన్

కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ యాద రాములు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సీసీ ఎల్లస్వామి, వీఓఏలు మినుముల పద్మ, షరీఫా, కీర్తన, లక్ష్మి, శశికళ, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు మినుముల లక్ష్మి, శాగ జమున, హేమలత, శిరీష, అనురాధ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యకు నిరసన సెగ

- తండాకు రానివ్వని మంగళిబండ వాసులు
- పొట్టిగుబ్బటితండాలో నిలదీసిన జనం

రఘునాథపల్లి: ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు శనివారం కూడా నిరసన సెగ తప్పలేదు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయన మంగళిబండతండాలో ప్రజా నివేదన యాత్ర చేయడానికి వెళ్లాడు. ఎమ్మెల్యే గ్రామానికి రాకముందే బీఆర్ఎస్ నాయకులు జన సమీకరణ కోసం డీజేతో పంచాయతీ వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న ప్రజలు ఎమ్మెల్యే మా గ్రామానికి రావొద్దంటూ డీజేను వెనక్కి పంపి ఆందోళన చేశారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు, పోలీసులు తండావాసులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా ససేమిరా అన్నారు. బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి మేకలగట్టు చెరువుగుండా, పటేల్‌చెరువులోకి గోదావరి జలాలు తీసుకు రావాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎమ్మెల్యే పట్టించుకోలేదని మండిపడ్డారు. దీంతో ఆ గ్రామంలో యాత్రకు బ్రేకు పడింది. అలాగే పొట్టిగుబ్బటి తండాలో ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా తండావాసులు వేదిక వద్దకు దూసుకొచ్చి మా గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశావంటూ నిలదీశారు. వడగళ్లలో నిండా మునిగితే పరిహారం ఎప్పుడిస్తారంటూ వాగ్వాదం చేశారు. పోలీసులు నచ్చజెప్పినా ప్రజలు శాంతించకపోవడంతో ఎమ్మెల్యే ప్రసంగాన్ని మధ్యలోనే ముగించారు. ఆంధ్రాతండాలో పలువురు గ్రామంలోని సమస్యలు ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. గిద్దబండతండాలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు.



ఎమ్మెల్యేను నిలదీస్తున్న ప్రజలు

'ఉపాధి' కూలీలకు బాసటగా నిలుస్తాం

- ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య

దేవరుప్పుల : కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న తరుణంలో తెలంగాణలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు బీఆర్ఎస్ సర్కారు బాసటగా నిలుస్తున్నదని ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య అన్నారు. మండల పరిధి ముస్‌పహాడ్‌లో కొనసాగుతున్న ఉపాధి పనుల ప్రదేశాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్లను పరిశీలించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కూలీలకు అవసరమైన పారలు, గడ్డపారలు, నెట్ తదితరాలను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఎండల తీవ్రంగా ఉన్నాయని, అప్రమత్తంగా ఉండి ఉదయంపూటనే పనులకు వచ్చి సకాలంలో ఇంటికి చేరాలని సూచించారు, కార్యక్రమంలో సర్పంచ్ వర్రె మధు, ఉపాధి హామీ ఏపీఓ కమ్మగానీ శ్రీనివాస్, టీఏ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య పాల్గొన్నారు.



కూలీల రికార్డులు పరిశీలిస్తున్న యాకయ్య

ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్‌బీఐ అందిస్తున్న సేవలను వినియోగదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ రీజినల్ బిజినెస్ ఆఫీసర్, ఆర్ఎం అబ్దుల్ రహీం అన్నారు. మండలంలోని మీదికొండలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌బీఐ బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొత్తక్రాప్ లోన్లు, రెన్యువల్స్, మహిళా సంఘం లోన్స్, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష బీమాయోజన, యోనో లైఫ్ ఇన్స్యూరెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ నాగరబోయిన మణెమ్మయాదగిరి, ఉపసర్పంచ్ పొన్నం రంజిత్, హైదరాబాద్ లీడ్ బ్యాంక్ ఏజీఎం శ్రీనివాస్, జనగామ జిల్లా ఎల్‌డీఎం శ్రీధర్‌రావు, వేణు, ఘన్‌పూర్ బ్రాంచి మేనేజర్ శ్రీను, ఫీల్డ్ ఆఫీసర్లు కట్ట స్వామి, ఎస్‌బీఐ సీఎస్‌పీ వసంతకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అబ్దుల్‌రహీం

వైభవంగా వారకల్యాణం



చిల్పూరు: శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల సమక్షంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. ధర్మసాగర్‌కు చెందిన బొల్లం కృష్ణ–సరిత, దివ్య, శ్రావ్యలు అన్నదానం చేశారు. నాగరాజు, కుమార్, సంపత్‌రాజు, వేల్పుల గట్టయ్య, వాసు, పన్నీరు అశోక్ పాల్గొన్నారు.

మొక్కలను రక్షించాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని వన నర్సరీలలో మొక్కలను వంద శాతం రక్షించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వన నర్సరీలను, తాగునీటి ట్యాంక్‌లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలు కురియగానే రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ స్థలాల్లో రైతుల వ్యవసాయ పొలం గట్లపై, పలు ప్రదేశాల్లో నాటడానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేటి తాగునీటి మహోత్సవం పండుగను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

పాలకుర్తి టౌన్: మండలంలోని విస్నూరులో విద్యుదాఘాతంతో మృతి చెందిన ఉపాధి కూలీ నార్లపురం యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజాసంఘాల రాష్ట్ర నాయకుడు రమేష్‌రాజా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిట్యాల సోమన్న, నాగయ్య, యాకయ్య, మల్లయ్య, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ఆశీర్వదించండి..

రఘునాథపల్లి: దేశంలో ఎక్కడ లేని విదంగా అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పొట్టిగుబ్బటితండా, అంద్రతండా, గిద్దబండతండా, మేకలగట్టు, రామరాయనిబంగ్లా, మండలగూడెం, ఖిలాషాపూర్‌లో ఆయన ప్రగతి నివేదన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధిని వివరించారు. త్వరలో అర్హులకు గృహలక్ష్మి ఇళ్లు మంజూరు చేస్తామని, జూలైలో గ్రామ గ్రామానికి వచ్చి తానే ముగ్గుపోస్తానని భరోస్తా ఇచ్చారు. ఖిలాషాపూర్‌లో అంబేడ్కర్, సర్దార్ సర్వాయి పాపన్న, బాబు జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాలకు ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ కూడలిలో రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతువేదికలో ఎమ్మెల్యే పల్లెనిద్ర చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.కుమార్‌గౌడ్, దల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, సర్పంచ్‌లు జేతురాం, బక్క యాదగిరి, ఉత్తెపు ఉమారాణిసత్యనారాయణ, బస్‌సూర్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓం కేసీఆర్ అంటూ గడ్డం పెంచుకుంటున్నా..

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తాను గడ్డం పెంచుకుంటున్నానని, గతంలో మునులు, రుషులు గడ్డాలు పెంచేవారని, తాను సీఎం కేసీఆర్ కోసం గడ్డం పెంచుతున్నానని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన పల్లె ప్రగతి నివేదన యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి కొత్తపల్లి, రాఘవాపూర్, మీదికొండ, ఛాగల్లు గ్రామాల్లో యాత్ర చేపట్టి రాత్రి ఛాగల్లులో పల్లె నిద్ర చేపట్టారు. శనివారం ఉదయం ఛాగల్లులో వాడవాడలా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏ పనికైనా నిబద్ధత ఉండాలని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, తిరిగి కేసీఆర్ సీఎం కావాలని ఓం కేసీఆర్, ఓం కేసీఆర్ అంటూ తపస్సులా దశాబ్ది ఉత్సవాల్లో గడ్డం పెంచుతున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీటీసీ కనకం స్వరూపగణేష్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: ప్రగతి నివేదన యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

పునర్నిర్మాణ పనులతో చెదిరిన ఆలయ ఆర్చ్

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణంలో ఏళ్ల తరబడి జీడికల్ ఆలయానికి చిహ్నంగా ఉన్న ఆర్చ్‌ని తొలగించారు. ఆర్చ్‌పై ఆలయ చరిత్రను ప్రస్ఫుటించే విధంగా మాయలేడీ, మారీచుడు, సీతారామచంద్రులు, లక్ష్మణుడు, రాముడు ధనుర్భానములు ధరించి మాయాలేడీ సంహరణ, హనుమంతుడి బొమ్మలతో చూడగానే రామాయణం గుర్తుకు వచ్చే విధంగా ఉన్న ఆర్చ్‌ని తొలగించారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) ఫండ్స్ సుమారు రూ.4 కోట్లతో ఆలయ పునర్నిర్మాణంలో ఇప్పటికే సీసీ రోడ్లు వేయడం జరుగుతుంది. ఆలయ రూపురేఖలు మార్చే విధంగా చేపట్టే అభివృద్ధి పనుల్లో ఆలయ ఆర్చ్ తొలగించడంతో తిరిగి యధావిధంగా ఆలయ ప్రధాన ఆర్చ్‌ని ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలోనే రామాయణం గుర్తుకు వచ్చే విధంగా ఉండాలని భక్తులు కోరుతున్నారు.



కూల్చి వేస్తున్న ఆలయ ఆర్చ్

సంక్షిప్త సమాచారం

హెల్త్‌క్యాంపును వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: టీపీటీఎఫ్ ఆధ్వర్యాన అపోలో ఆస్పత్రివారి సౌజన్యంతో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపును అందరూ వినియోగించుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు అంకుషావలి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జనగామ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఎకో లాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిత్యావసరాల అందజేత

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన చిన్నాల అభిసారిక కుటుంబానికి శనివారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్ సహకారంతో 50 బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు.

దివ్యాంగులకు భోజన వసతి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలో లయన్స్‌క్లబ్ భవనంలో జరుగుతున్న దివ్యాంగుల స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి హాజరైన దాదాపు వంద మంది దివ్యాంగులకు స్థానిక ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దారం రాజు మాట్లాడుతూ తమవంతు సాయంగా దివ్యాంగులకు భోజనం అందించినట్లు తెలిపారు.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కొడకండ్ల: మండలంలోని రేగుల తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం జెడ్పీటీసీ కేలోత్ సత్తమ్మ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. గిరిజన ఆరాధ్యదైవమైన సేవాలాల్‌కు పూజలు నిర్వహించిన అనంతరం భూమి పూజ చేసి నిర్మాణ పనులను ఆమె ప్రారంభించింది.


ఇంటింటా సంక్షేమ పథకాలు

దేవరుప్పుల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ఇంటింటా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని సర్పంచ్ పోతిరెడ్డి అన్నారు. శుక్రవారం కడవెండిలో గ్రామ పంచాయతీ వద్ద మంత్రి దయాకర్‌రావు సహకారంతో మంజూరైన రూ.23 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

విజయవంతం చేయండి

జఫర్‌గఢ్: జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో జరగనున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర చైతన్య సభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగల్లులో రాష్ట్ర చైతన్య సభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.

పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసిన బొల్లెపల్లి కృష్ణ



రఘునాథపల్లి: పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ నాయకులతో ఆయన హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అనుచరిస్తున్న విధానాలను వివరించారు.

ఆర్థికసాయం

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన జొన్నగోని శివమణి ఆత్మహత్య చేసుకోగా రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.5వేల నగదును శనివారం అందజేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోగం అనూప్, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, కోఆర్డినేటర్ రాజు, తరుణ్, రాజేందర్, అక్తర్, అంజయ్య, శేఖర్ పాల్గొన్నారు.